7CTR1:7CTR1.qxd 7/6/2026 11:51 PM Page 1



తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

# రచ్చ రచ్చగా మార్కెట్ కమిటీ సమావేశం

## అధికారులపై రైతుల ఆగ్రహం



పలమనేరు. జూలై 6. (ప్రభాతవార్త):
పలమనేరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశం రచ్చ రచ్చగా మారింది. చైర్మన్ రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారులు. దళారులు కుమ్మక్కయి రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. పుంగనూరు, మదనపల్లె, వడ్డేపల్లి, కోలారు మార్కెట్లలో 20 కేజీల టమోటా బుట్ట రూ.250 నుండి. రూ.300 ధర పలుకుతుండగా పలమనేరులో మాత్రం రూ.80 నుండి 120 వరకు మాత్రమే ధర నిర్ణయిస్తున్నారని ఇదెక్కడి న్యాయం అని నిలదీశారు. దీనిపై కేందు రోజులక్రితం ధర్నా చేసినా ఫలితం శూన్యమని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమకు ఆత్మహత్యలే శరణ్యమని హెచ్చరించారు. చైర్మెన్ మాట్లాడుతూ వ్యాపారులతో. దళారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ. డైరెక్టర్లు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## ప్రథమంగా ఇస్రో, స్వదేశీ

# ప్రైవేట్ కీలక భాగస్వామ్యం

### విక్రమ్ 1 నింగిలోకి పంపేందుకు సన్నాహాలు



సూళ్లూరుపేట, జూలై 6 ప్రభాతవార్త :
అంతరిక్ష రంగంలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిన ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్ధమవుతుంది. భారతదేశపు ప్రథమ ప్రైవేట్ భాగస్వామ్యంతో రూపొందించిన విక్రమ్ 1 అనే రాకెట్ను నింగిలోకి పంపేందుకు సన్నాహాలు చేస్తుంది. హైదరాబాద్కు చెందిన స్పేస్ టెక్ స్టార్ట్ అప్ సంస్థ రూపొందించిన ఈ రాకెట్ భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జ్ఞాపకార్థం విక్రమ్ అని పేరు పెట్టారు. ఈ రాకెట్ తొలి ప్రయోగాత్మక పరీక్ష కోసం జూలై 12 నుంచి ఆగస్టు నాలుగో తేదీలోగా ఉన్న మధ్య కాలాన్ని లాంచ్ విండోగా కేటాయించారు. ఇందుకు తగ్గట్టుగా అనుసంధా కార్యక్రమాలు శ్రీహరికోటలో పూర్తి చేశారు. ఈ చారిత్రత్మకమైన ప్రయోగానికి మిషన్ ఆగమన్ అనే పేరు పెట్టారు. ఈ రాకెట్ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలోని ప్రథమ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించనున్నారు.

**- విక్రమ్ 1 రాకెట్ ప్రత్యేకతలు:**

విక్రమ్ రాకెట్ 24 మీటర్ల ఎత్తు గల మల్టీ స్టేజ్లు కలిగి ఉన్న రాకెట్. రాకెట్ బరువును తగ్గించి, ఎక్కువ బరువును మోసుకెళ్లే విధంగా ఆల్ కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో ఈ రాకెట్ ను తయారు చేశారు.

**- నాలుగు దశల్లో ప్రయోగం:**

ఈ రాకెట్ ప్రయోగంలో నాలుగు దశలు ఉంటాయి మూడు దశల్లో ఘనఇంధనం నాలుగో దశలో కక్ష్యను కచ్చితంగా



సర్దుబాటు చేయడం కోసం హైపర్ గోలిక్ ద్రవ ఇంధనాన్ని ఉపయోగిస్తారు. ఈ రాకెట్లో త్రీ డి ప్రింటెడ్ ఇంజన్లు ఉపయోగించడంతో నిర్మాణ ఖర్చు తగ్గడమే కాకుండా వేగంగా అనుసంధానం ప్రక్రియను పూర్తి చేసేందుకు వీలవుతుంది. ఇది 350 కేజీల బరువు గల చిన్న ఉపగ్రహన్ని భూమికి 450 కిలోమీటర్ల ఎత్తులో గల లియో ఆర్బిట్లోకి లేదా 250 కిలో మీటర్ల దూరంలోని సూర్య సమకాలిన కక్షలోనికి ప్రవేశ పెట్టేందుకు వీలుగా ఈ రాకెట్ను రూపకల్పన చేశారు.

**- ఈ రాకెట్ వల్ల ఉపయోగాలు...**

ఈ రాకెట్తో గ్లోబల్ మార్కెట్లో కమ్యూనికేషన్ వ్యవస్థ, వాతావరణ పరిశోధన సేవలు, ఇంటర్నెట్ సేవలు కోసం వాడే చిన్న తరహా ఉపగ్రహాలను అతి తక్కువ ఖర్చుతో అంతరిక్షంలోకి పంపేందుకు ఈ రాకెట్ ఉపయోగపడుతుంది. ఈ రాకెట్ ద్వారా ఒకే ప్రయోగంలో బహుళ ఉపగ్రహాలు వేర్వేరు కక్షలోకి ప్రవేశపెట్టే సామర్థంతో ఈ రాకెట్ పనిచేస్తుంది. అత్యంత సరళమైన డిజైన్తో రాకెట్ను రూపకల్పన చేయడంతో 24 గంటల్లో ఈ రాకెట్ అనుసంధాన ప్రక్రియను పూర్తి చేసి ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఈ రాకెట్ ప్రయోగం విజయవంతం అయితే ఇస్రో పై భారం తగ్గుతుంది చిన్న ప్రయోగాలకు ఈ రాకెట్ను ఉపయోగించి భారీ ప్రయోగాలైన గగనయాన్, చంద్రయాన్ వంటి కష్టమైన ప్రయోగాల పైఇస్రో పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. విక్రమ్ 1రాకెట్ చిన్న ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లి నిర్దేశించిన కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రథమ కమర్షియల్ రాకెట్ అవుతుంది.

## కుప్పం పర్యటన

# కొత్త శక్తినిచ్చింది

### సీఎం చంద్రబాబు నాయుడు



కుప్పం, జూలై 6 ప్రభాతవార్త
కుప్పం పర్యటన తనకు కొత్త శక్తిని ఇచ్చిందని సీఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతాలో సోమవారం పోస్ట్ చేశారు. కుప్పంలో మూడు రోజుల నా పర్యటన ఎంతో ఉత్సాహంగా, సంతృప్తికరంగా సాగింది. ప్రశాంతమైన, స్వచ్ఛమైన కుప్పంలో పర్యటన కొత్త శక్తినిచ్చింది. దశాబ్దాల తరబడి పెండింగులో ఉన్న కంగుంది భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాం. వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే రూ.9322 కోట్ల విలువైన 30 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. వ్యవసాయం, ఫౌల్ట్రీ, తయారీ రంగంలో అవకాశాలకు నాంది పలికాం. స్వర్ణ కుప్పం సాకారం చేయడానికి, సరికొత్త కుప్పాన్ని ఆవిష్కరించడానికి సమగ్రమైన విజన్ సిద్ధం చేస్తున్నాం. ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న కుప్పం రానున్న రోజుల్లో దేశానికే మోడల్ నియోజకవర్గంగా నిలుస్తుంది అని పే ర్కొన్నారు.

# సిఎంకు సాదర వీడ్కోలు



శాంతిపురం, జూలై 6 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు మూడు రోజుల కుప్పం పర్యటన ముగించుకుని సోమవారం ఉదయం 11 గంటలకు అమరావతికి పయనమయ్యారు. కడపల్లి వద్దగల సొంతింటి నుంచి సిఎం చంద్రబాబు తుమ్మిశి వద్ద గల హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడనుంచి హెలికాప్టర్లో అమరావతికి వెళ్లారు. ఈసందర్భంగా సిఎంకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఆర్టీసీ వైస్చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్బాబు, సిఎం పిఏ శ్రీకాంత్, మాజీ పిఏ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కోఛైర్మన్ ప్రతాప్, ట్రైనీ కలెక్టర్ వెంకటేష్, డిఎఫ్ఓ సుబ్బరాజు తదితరులు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగభూషణంరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, మాజీ అధ్యక్షుడు జనార్ధనరెడ్డి, నేతలు రాజు, చంద్ర, మణి, గిరిధర్, బాలు, మాజీ సర్పంచ్ చంద్ర, రాజేంద్ర, బసవరాజు పాల్గొన్నారు.

## ఆరె జలపాతంలో

# యువకుడి మృతి

కేవీబీ పురం, జూలై 6 ప్రభాతవార్త:



తమిళనాడులోని ఆవడిలో ఎయిర్ఫోర్స్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న ఆర్యన్, అతని స్నేహితులతో కలసి తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం లోని ఆరె జలపాతానికి విహారయాత్రకు వచ్చినట్లు సహాచర మిత్రులు తెలిపారు. ఫాల్స్లో స్నానానికి అందరితో పాటు ఆర్యన్ నీటిలో దిగి మునిగి పోవడంతో స్నేహితులు గమనించి వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించ డంతో వారి సహాయంతో కేవీబీ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకొచ్చి మెరుగైన వైద్యం కొరకు 108 ద్వారా శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించడంతో అక్కడి వైద్యులు మృతి చెందినట్లు ధృవీకరించారు. ఆర్యన్ది రాజస్థాన్ రాష్ట్రం హనుమంగర జిల్లాకు చెందిన సరోజీదేవి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. సోమవారం కేవీబీ జురం పోలీస్స్టేషన్లో తల్లి దండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ ఓబయ్య కేసు నమోదు చేసి కేవీబీ పురం పోలీస్స్టేషన్ సహాయంతో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో సోమవారం మధ్యాహ్నం ఆర్యన్కు పంచనామా చేసి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

**సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య**

6లో

# మామిడి రైతును దోపిడి చేస్తున్న ర్యాంపులు

### - కేజీ రూ.2.50 నుండి రూ.3కు కొనుగోలు



మామిడి ర్యాంపు నుండి లోడ్ అవుతున్న మామిడి

యాదమరి, జులై 6 ప్రభాతవార్త:
యాదమరి మండల పరిధిలోని మామిడి రైతులను మండలంలో ఏర్పాటైన రెండు మామిడి ర్యాంపులు దోపిడి చేస్తున్నాయి. మామిడి ర్యాంపులు రైతుకు కేజీకి రూ.4 నుండి రూ.5 చెల్లించాల్సి వుండగా ఇక్కడి ర్యాంపులు రైతులకు కేవలం రూ.2.50 నుండి రూ.3 మాత్రమే చెల్లించి మోసాలకు పాల్పడుతున్నాయి. జిల్లా కేంద్రం చిత్తూరులోని ర్యాంపులు లేదా పల్ప్ ఫ్యాక్టరీల వద్దకు వెళ్ళి రోజుల తరబడి వేచి వుండే ఓపిక లేక మండల పరిధిలోని అత్యధిక రైతులు యాదమరి మండలంలో ఏర్పాటు చేసిన ర్యాంపుల వద్దకు వెళ్ళి తక్కువ ధర తీసుకుని మోసపోతున్నారు. ఈ మామిడి సీజన్లో తోతాపురి రకం మామిడి పంట విపరీతంగా పండటంతో మామిడి ధర పతనం అయ్యింది. మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కేజీ తోతాపురి మామిడిపై రూ.4 ప్రోత్సాహక ధర చెల్లిస్తే, పల్ప్ ఫ్యాక్టరీలు ఒక కేజీ తోతాపురి మామిడికి రూ.7 చెల్లించాలని జిల్లా అధికార యంత్రాంగం ఆదేశించింది. అయితే పల్ప్ ఫ్యాక్టరీలు మామిడి రైతుల నుండి కేజీ రూ.5కు కొనుగోలు చేస్తున్నాయి. ర్యాంపులు మాత్రం కేజీ మామిడిని రైతుల నుండి రూ.4తో కొనుగోలు చేస్తున్నామని చెప్పున్నప్పటికీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదు. యాదమరిలో జోడిచింతల వద్ద ఒక ర్యాంపు, దాసరాపల్లి రహదారిలో ఒక ర్యాంపు ఏర్పాటు అయ్యింది. ఈ రెండు ర్యాంపుల్లోను తోతాపురి మామిడి కేజీకి రూ.3 కంటే ఎక్కువ చెల్లించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మామిడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

### కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్..



తిరుపతి కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త :
పజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిరక్ష ్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిరక్ష ్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్, నాగార్జున లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

## మహిళా రిజర్వేషన్ను

# వెంటనే అమలు చేయాలి

తిరుపతి కలెక్టరేట్, జులై 6 ప్రభాతవార్త:



పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియం- 2023ను తక్షణమే అమలు చేయాలని ఆంధ్ర పదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి. నదియా మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ అమలును జనగణన, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో అనుసంధానించడం వల్ల చట్టం అమలు జాప్యం అవుతోందని అన్నారు. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జనగణన, డీలిమిటేషన్కు సంబంధించిన నిబంధనలను తొలగించేలా సవరణ బిల్లును ప్రవేశపెట్టి, మహిళా రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. నిర్ణయాధికార సంస్థల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమని పేర్కొన్న వారు, రాబోయే ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి. రత్నమ్మ, నగర అధ్యక్షురాలు విజయ, వాణి, వనిత, రోజా తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళా రిజర్వేషన్కు మద్దతుగా సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్కు అందజేశారు.

# 17 నుంచి ధర్మరాజుల తిరునాళ్ళుకు ముస్తాబు



శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త:
ఈ నెల 17 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తిలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారికి ప్రత్యేక ఆలయం ఉంది. ఈ ఆలయం సుమారు రెండు ఎకరాల స్థలంలో నిర్మించి ఉన్నారు. ఏటా జూన్, జూలై మాసంలో ధర్మరాజుల స్వామి తిరునాళ్ళు నిర్వహించటం ఆనవాయితి. శిధిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని దేవస్థానం స్వాధీనం చేసుకున్న తరువాత దశల వారిగా అభివృద్ధి పరిచారు. ఈ నెల 17 శుక్రవారం ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయి. ఈ ఉత్సవాలకు సంబంధించి భారత పఠనానికి సంబంధించి నెల ముందు నుంచే దేవస్థానం ప్రచారం నిర్వహించేది. పోస్టర్లు ముద్రించి వాడ వాడల్లో అతికించే వారు. అయితే ప్రస్తుతం ఆలయ పాలన అంతా రహస్యంగా, నిర్లక్ష్యంగా మారింది.

**ఆలయ ఆవరణలో భారత పఠనం:**

నెల ముందు నుంచి ఇక్కడ భారత పఠనం నిర్వహించటం ఆనవాయితి ఈ నేపథ్యంలో భారత పఠనం ప్రతి రోజూ మధ్యాహ్నం జరుగుతుంది. ఇఓ వెంకటేశులు బాధ్యతలు చేపట్టిన తరువాత ధర్మరాజుల స్వామి ఆలయంలో వస్తున్న మొదటి ఉత్సవాలు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించుటకు సిబ్బందిని ఆదేశిస్తున్నారు. చిన్న ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య పర్యవేక్షణలో కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నారు. సోమవారం భారత పఠనంను వికృతమాలకు చెందిన చెంచుకృష్ణపిళ్ళె సారధ్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డెప్యూటి ఇఓ ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ హేమామాలిని ఏర్పాట్లును ఇప్పటికే ఆలయ ఇఓ ఇంజనీరింగ్ విభాగంతో కలసి సమీక్షించారు. ప్రతి ఏడాది వేసవి కాలంలో నిర్వహించే ఉత్సవాల్లో ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, ఆడికృత్తిక మహోత్సవాలు ఎంతో ముఖ్యమైనవి. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు వచ్చే ఉత్సవాలు కాబట్టి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగస్థల కళాకారులచే భోగాతం కార్యక్రమాలు ఉంటాయి. చివరి నాలుగురోజులు ఉత్సవాలకు కనీసం రోజుకు 50వేల మంది భక్తులు పాల్గొంటారు. కాబట్టి ఇక్కడ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఇఓ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అర్జున తపస్సు, అలుగు కుంభాగ్రాన నిల్పుట, అగ్నిగుండం సందర్భంగా భక్తుల భద్రత దృష్ట్యా అదనపు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆ శాఖను కోరారు. పోలీసులతో పాటు సెక్యూరిటి, ఎస్పిఎఫ్ దళాలు జాగ్రత్తగా వ్యవహారించాలని ప్రణాళిక సిద్దం చేశారు.

కార్యక్రమ వివరాలు:
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో ఉత్సవాలకు సంబంధించి చిన్న ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య వివరించారు. ఈ నెల 17 సాయంత్రం 4 గంటలకు అంకురార్పణ, సాయంత్రం 5గంటలకు ధ్వజారోహణం, పాండవ, కౌరవ జననం, 18 పాండవ విద్యాభ్యాసం, 19న సాయంత్రం 6గంటలకు హిడింబాసుర వధ, 20 మత్స్య యంత్రచ్ఛేధనం, 21 రాత్రి 8గంటలకు ద్రౌపదీ కళ్యాణం, 22 రాజసూయాగం, 23 ద్రౌపదీ వస్త్రాపహరణం, 24 సాయంత్రం 4గంటలకు అర్జున తపస్సు, రాత్రి 12గంటలకు అలుగు కుంభాగ్రన నిలుపుట, 25 న సాయంత్రం 7గంటలకు ఉత్తర గోగ్రహణం, 26న ఉదయం దుర్యోధన, దుశ్శాసన వధ, అమ్మవారి కురులు ముడివేయుట, 11గంటలకుపూర్ణాహుతి, రాత్రి 7గంటలకు అగ్నిగుండం, 27 వసంతోత్సవం, 28న కుంభం, 29న పార్వేట ఉత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు.

7CTR 2:7CTR 2.qxd 7/6/2026 11:50 PM Page 1



# సత్వరం నవ చేతన యాప్ రద్దు

## – కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యర్తల ధర్నా

చిత్తూరుహెల్త్, జులై 6 ప్రభాతవార్త:



వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన నవ చేతన యాప్ నమోదు పనులను ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్లతో చేయించడం పద్ధతి కాదని సత్వరం అంగన్‌వాడీ కార్యకర్తలకు వన చేతన యాప్ పనులు రద్దు చేయాలని రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్, ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించిన రాష్ట్ర యూనియన్ నాయకులు ప్రేమ, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి కోదండయ్య తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2011 నుండి ఇప్పటి వరకు అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలు పెంచలేదని, పెరిగిన ధరలకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు చెల్లిస్తున్న రూ.11,500, రూ.7,500 ఏ మాత్రం చాలడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం చెల్లిస్తూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను అగౌరవంగా చూస్తున్నారని ఆరోపించారు. మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులు, బాలింతలు, ఏడు నెలల నుండి 3 సంవత్సరాల చిన్నారులకు పంపిణీ చేయాల్సిన బియ్యం, ఇతర వస్తువులు సకాలంలో సరఫరా కాకపోవడం, వీటిని ఇంటింటికి తీసుకెళ్ళి పంపిణీ చేయడానికి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ నాయకులు జ్యోతి, గోపినాథ్, నాగరాజు, దాసరి చంద్ర, కొత్తపల్లి సుబ్రమణ్యం, రఘు, గోవింద్‌స్వామి, ప్రభావతి, అరుణ, మోబినా, విజయ, ఫరీదా, సుమ, బిఆర్ నిర్మల, శకుంతల, జీవరాణి, గిరిజ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## ఘనంగా డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

పలమనేరు, జూలై 6 (ప్రభాతవార్త)




భారత ప్రభుత్వ యువజన క్రీడలు యువజన మంత్రిత్వ శాఖ చిత్తూరు సంజీవని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు. గొప్ప దేశ భక్తుడు ప్రముఖ విద్యావేత్త డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పలమనేరు ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందబాబు మాట్లాడుతూ డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత జాతీయ సమైక్యత. దేశ భక్తి విలువలు బలోపేతం చేయడంలో విశేషంగా కృషి చేశారని తెలిపారు. నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. సంజీవని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేష్. కళాశాల ప్రిన్సిపాల్ కన్నయ్య. మై భారత్ ప్రతినిధులు. అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## సాధారణ సర్వసభ సమావేశం తూతూ మంత్రంగా ముగింపు

### – ప్రజాప్రతినిధుల్లో అసంతృప్తి



పూతలపట్టు, జూలై 6, ప్రభాతవార్త

పూతలపట్టు మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ సమావేశం తూతూమంత్రంగా ఎంపీడీవో నాగరాజు నిర్వహించారు ఎంపీపీ కుమారి అధ్యక్షతను వహించారు. పలువురు ప్రజాప్రతి నిధులు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశం మధ్యాహ్నం 12:30 గంటలకే ముగించడంతో అనేక కీలక అంశాలు చర్చకు రాకుండానే సమావేశాన్ని ముగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల అభివృద్ధి, గ్రామాల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి ముఖ్యమైన అంశాలపై సభ్యులకు పూర్తిస్థాయిలో మాట్లాడే అవకాశం కల్పించలేదని కొందరు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సర్వసభ సమావేశాలు కీలక వేదికగా ఉండగా, వాటిని కేవలం లాంఛనంగా నిర్వహించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. సమావేశంలో లేవనెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని, సర్వసభ సమావేశాలను తగిన సమయం కేటాయించి పారదర్శకంగా నిర్వహించాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమావేశాలు జరగాలని, కేవలం హాజరు నమోదు కోసం కాకుండా ఫలితాలపై దృష్టి పెట్టాలని స్థానికులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దేవిక తాసిల్దార్ ఉదయ్ సంతోష ఏవో సుధాకర్ వైస్ ఎంపీపీ ద్వారకనాథ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరావు,డాక్టర్‌ప్రియాంక,ఏటీఎంసింగన్న,పిఒపిఆర్డిశ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు సిఎం అభినందన

కుప్పం, జూలై 6 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావును సిఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. కుప్పం మునిసిపాలిటీలో పారిశుధ్యం, లైట్నింగ్, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఐవిఆర్ఎస్ కాల్స్‌లో ప్రజలనుంచి సానుకూల స్పందనలు అత్యధికంగా రావడంతో కమీషనర్ పనితీరును మెచ్చుకుని సిఎం చంద్రబాబు అభినందించారు. అన్ని మండలాల కంటే కుప్పంమున్సిపాలిటీలో10శాతంఅధికంగాప్రజలనుంచి మంచి స్పందన రావడంతో సిఎం అభినందించారు.



## ప్రజా సమస్యలపై తక్షణం అధికారులు స్పందించాలి

### – కడ పి.డి. వికాస్ మర్మత్




కుప్పం, జూలై 6 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణం స్పందించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం మండల కార్యాలయంలో పి.డి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలపై 27 వినతిపత్రాలు సమర్పించారు. అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి 9వినతులు, పి4కు 4, పెన్షన్లకు 3, ఇతర సమస్యలపై మిగతా అర్జీలను ప్రజలు సమర్పించారు. అనంతరం కడ పి.డి. మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారన్నారు. అందుకు తగినట్లుగానే అధికారులు సమస్యలపై స్పందించి త్వరగా పరిష్కరించాలని ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పించుకోరాదని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ ఎపిడి శ్రీనివాసులు రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ అజెండా



పాకాల, జూలై 6, ప్రభాతవార్త ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని స్పష్టం చేశారు. పాకాల మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) లోకనాథం ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సుదీర్ఘంగా, ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ఈ సమావేశం సాగింది. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రశ్నలకు క్షేత్రస్థాయిలో వివరణలు ఇస్తూ, రాబోయే కార్యాచరణను సభ ముందు ఉంచారు. సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు పనిగట్టుకొని పలు రకాల బెదిరింపులకు, ప్రలోభాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అధికారులు, ప్రజలు ఎవరూ ఇలాంటి వాటికి భయపడాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం మీకు పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి ప్రభుత్వ అధికారి విధిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరవ్వాలని ఆదేశించారు. "కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల పాలనలో రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నాను. వీలైనంత త్వరగా ఆయా సమస్యలను సంబంధిత అధికారులకు పంపి, వేగంగా పరిష్కరిస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.

### – కోట్ల నిధులతో అభివృద్ధి పనులు..

పాకాల మండలంలో రూ. కోట్ల నిధులతో రోడ్లు, వంతెనల నిర్మాణంతో పాటు చారిత్రాత్మక ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. అలాగే మామిడి రైతులకు కూటమి ప్రభుత్వంలోనే అసలైన భరోసా దక్కిందని, వారి బకాయిల పంపిణీపై పూర్తి స్పష్టతతో ఉన్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేసి చంద్రగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం త్వరలోనే పదవీ కాలం ముగియనున్న జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల సేవలను కొనియాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంట సాగుపై శ్రద్ధ

పెనుమూరు, జులై 6 ప్రభాతవార్త:

రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి కేంద్రీకరించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దినేని రుద్రయ్యనాయుడు అన్నారు. స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం ఆవరణలో సోమవారం ఆయన రైతులకు ఉచితంగా ఎకరాలకు 25 కేజీలు చొప్పున కంది, సోయాబీన్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రుద్రయ్యనాయుడు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు అరుతడి పంటలను సాగు చేయాలని, దేశ, ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం అధికంగా వుండటంతో సకాలంలో వర్షాలు కురిసే అవకాశం లేదన్నారు. వర్షాలు తక్కువగా నమోదు కావడంతో జులై నెల ప్రారంభమైనప్పటికీ ఖరీఫ్ సాగు పనులు ముమ్మరం కాలేదన్నారు. భూగర్భ జలాలు అందుబాటులో లేకపోయే అవకాశం వుండటంతో నీటి సాగు పంటలు నిలిపివేసి అరుతడి పంటలు పండించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వర్ణలత, రైతు సేవా కేంద్రం అధికారులు ఢిల్లీబాబు, అమ్ములు, లావణ్య, హనుమంతు, హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ హైకమీషనర్‌ను కలసిన కెఇసి వైస్ ఛైర్మన్

కుప్పం, జూలై 6 ప్రభాతవార్త



హైదరాబాద్‌లో ఉన్న బ్రిటీష్ డిప్యూటీ హై కమీషనర్ గారెత్‌విన్ ఓవెన్‌ను కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లోని విశ్వవిద్యాలయాలు, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ మధ్య విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు ప్రారంభించే అవకాశాలపై ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయస్థాయి విద్య అనుభవం, పరిశోధన అవకాశాలు లభించే అంశంపై అభిప్రాయాలు పంచుకున్నారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ విజయవంతంగా 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం పట్ల బ్రిటీష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్‌విన్ ఓవెన్ అభినంది ంచి కళాశాల విద్యా ప్రగతిని ప్రశంసించారు. అనంతరం డాక్టర్ సునీల్‌రాజ్ డిప్యూటీ హై కమీషనర్‌ను ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు.

## సిఎం చంద్రబాబుచే ఎంపిడిఒకు ప్రశంసలు

శాంతిపురం, జూలై 6 ప్రభాతవార్త




సిఎం చంద్రబాబునాయుడు శాంతి పురం ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్‌ను ప్రశంసించారు. సిఎం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో పారిశుధ్యం, పెన్షన్ల పంపిణీ, వీధి దీపాలు, తాగునీటి వసతి కల్పించ డంలో ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయంలో ఎంపిడి ఒ పనితీరుపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడంతో సిఎం ఎంపిడిఒను అభినందించారు.

## కుప్పంలో దస్తావేజు లేఖరుల నిరసన

కుప్పం, జూలై 6 ప్రభాతవార్త




తమ డిమాండ్ల సాధనకై కుప్పంలో దస్తావేజు లేఖరులు సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటుచేయరాదని కోరారు. రిజిస్ట్రేషన్ శాఖ సేవలు ప్రైవేటీకరణ చేయరాదన్నారు. అలాగే దస్తావేజు లేఖరుల లైసెన్సులు పునరుద్ధరించాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుతో తాము జీవనోపాధి కోల్పోతామన్నారు. అలాగే స్టాంప్ వెండర్లు, డిటిపి ఆపరేటర్లకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో కుప్పం దస్తావేజు లేఖరుల సంఘం నేతలు, దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

బైరెడ్డిపల్లి, జూలై 6 ప్రభాతవార్త



మండలంలోని జాలారిపల్లి వద్ద జాతీయ రహదారిపై టువీలర్‌లో వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. చిత్తూరుకు చెందిన గౌస్‌బాషా (30) అనే వ్యక్తి టువీలర్‌లో తన అత్తగారి గ్రామం నడిపేపల్లి నుంచి వెళ్తుండగా మార్గమధ్యంలో జాలారిపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతను తీవ్రగాయాలపాలు కాగా 108సిబ్బంది పలమనేరు ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు తాపీ మేస్త్రి పనిచేసేవాడని కుటుంబీకులు తెలిపారు.

## రైల్వే వంతెన వద్ద కొండచిలువ ప్రత్యక్షం

కుప్పం, జూలై 6 ప్రభాతవార్త



మండలంలోని మల్లానూరు పంచాయతీ కృష్ణాపురం – దుర్గసముద్రం గ్రామాల రహదారిలో రైల్వే వంతెన సమీపంలో సోమవారం ఓ కొండ చిలువ ప్రత్యక్షం అయింది. దీంతో ఆమార్గంలో వస్తున్న ప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. సుమారు ఆరు అడుగుల పొడవు ఉన్న కొండ చిలువ ఉండడంతో స్థానికులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

పులిచెర్ల, జూలై 6, ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పద్మవేణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో బాల్య వివాహాలు మరియు యుక్త వయస్సులో గర్భధారణ రోజు రోజుకి పెరిగిపోతున్నాయని, అభం శుభం తెలియని చిన్నారుల పై లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించడం ఆత్మహత్యల పట్ల అవగాహన కల్పించడం పై సానుకూల దృక్పధాన్ని పెంపొందించడం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మనిషి జీవితం అత్యంత విలువైన సంపదని పేర్కొన్నారు. జీవిత ప్రయాణంలో ఎదురయ్యే కష్టాలు ఒత్తిడిలు అపజయాలు తాత్కాలికమేనని వాటిని అధిగమించే ధైర్యం ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. ఆత్మహత్య ఏ సమస్యకు పరిష్కారం కాదని అది కుటుంబానికి సమాజానికి తీరని విషాదాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు తమ భావోద్వేగాలను అణిచివేయకుండా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు లేదా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలని సూచించారు. మానసిక ఒత్తిడి ఆందోళన నిరాశ వంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఒంటరిగా బాధపడకుండా వెంటనే సహాయం కోరాలని సూచిస్తూ అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ కి మరియు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా, విలాసాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణి శ్రీదేవి, సిడిపిఓ పులిచెర్ల, డాక్టర్ సుబ్రహ్మణ్యం, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, చందూ రాణి, వన్ స్టాప్ సెంటర్ మేనేజర్, మండల విద్యాశాఖ అధికారులు సిద్ధరామయ్య, శ్రీ తాతయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అపర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, సుహాసిని, హెల్త్ సూపర్వైజర్ పురుషోత్తం, డీసీపీయూ సిబ్బంది కిషోర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ఇళ్ల వద్దకు బిఎల్ఒలు తప్పక వెళ్లాలి

బైరెడ్డిపల్లి, జూలై 6 ప్రభాతవార్త



సర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఓటర్ల ఇళ్ల వద్దకు తప్ప కుండా వెళ్లి ఓటర్ల వివరాలు నమోదు చేయాలని తహశీల్దార్ ప్రసన్నకుమార్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10వతేది లోగా సర్ ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. మండలంలో ఇప్పటిదాకా 60శాతం ఎన్యుమరేషన్ జరిగిందన్నారు. ప్రజలు కూడా బిఎల్ఒలకు సహకరించాలని కోరారు. ఎన్యుమరేషన్ ఫారాలు భర్తీకి బిఎల్ఓల సహకారం తీసుకోవాలని సూచించారు.

## స్మశానవాటిక దారి..ప్రహరీగోడ నిర్మాణంకు చర్యలు

కుప్పం, జూలై 6ప్రభాతవార్త



మున్సిపల్ పరిధి 23,24 వార్డులకు సంబంధించిన స్మశానవాటికకు దారి, ప్రహరీగోడ నిర్మాణం సమస్యలు సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కడ సభ్యుడు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్మశాన వాటిక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్‌లు, స్థానికులు పాల్గొన్నారు.

## మామిడి తోటలపై ఏనుగులు దాడులు

రామకుప్పం,జులై 6 ప్రభాతవార్త



మండలంలోని ననియాలు అటవీ గ్రామ సమీపంలో మూడు ఏనుగులు పంపు మామిడి తోటలపై దాడులు చేశాయి. ఆదివారం రాత్రి అడవి ప్రాంతంలో నుంచి పంటలపైకి చొరబడి మామిడి కొమ్మలు విరిచి కాయలను నేలరాల్చాయి. ఏనుగుల ట్రాకర్లు టపాకాయలు పేల్చి అడవిలోనికి పారదో లారు. అప్పటికే

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలి - పిఎస్ మునిరత్నం

కుప్పం, జూలై 6 ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. సోమవారం కంగుంది క్లస్టర్ పరిధిలోని 23 మంది బిఎల్ఎలు, బూత్ ఇన్‌చార్జ్‌లకు సర్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంను వెంకటేష్‌పురంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, మార్పులు,చేర్పులు, సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేలా పార్టీ శ్రేణులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో సిఎంపిఎ శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్,ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, నేతలు సత్యేంద్రశేఖర్, అశోక్, చలపతి, వెంకటేష్, వల్లెప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు కృషితో కుప్పంలో పారిశ్రామిక ప్రగతి

## - ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం




కుప్పం, జూలై 6 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు కృషితో కుప్పంలో పారిశ్రామిక ప్రగతి కొత్త పుంతలు తొక్కుతోందని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు,ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రెస్కోఛైర్మన్ ప్రతాప్,కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ తదితరులతో కలసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పంలో సిఎం పర్యటన విజయవంతం చేసినందుకు పార్టీ శ్రేణులు, అధికారులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కుప్పం ప్రాంతంలో పౌల్ట్రీ, డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వచ్చాయన్నారు. తద్వారా కుప్పంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంతో పాటు ఆర్థికాభివృద్ధికి ఆస్కారం లభించిందన్నారు. సుమారు 10వేల కోట్ల దాకా పెట్టుబడులు వచ్చాయన్నారు. కుప్పంలో 120కోట్లతో ఆధునాతన బస్‌స్టేషన్ నిర్మాణంకు సిఎం శంకుస్థాపన చేశారన్నారు. దేశంలోనే కుప్పాన్ని మోడల్ నియోజకవర్గం చేయాలనేది సిఎం లక్ష్యమన్నారు. కంగుంది ప్రాంతంలో 326మంది రైతులకు 529ఎకరాల మేర భూపంపిణీతో సిఎం చంద్రబాబు చరి త్ర సృష్టించారన్నారు. ఏళ్లనాటి సమస్యను పరిష్కరించడం పట్ల సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులకు సిఎం దిశానిర్దేశం చేశారని స్థానిక ఎమ్మెల్యేగా ఆయన బాధ్యతలు చూస్తానని స్పష్టం చేశారన్నారు. కుప్పం పర్యటనపై సిఎం సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు మాట్లాడుతూ ఆరోగ్య,సంపద, ఆనందకర సమాజం రావాలనే దిశగా కుప్పంలో సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ఏరియా ఆస్పత్రిలో 1.8కోట్లతో ఆధునాతన సిటి స్కాన్‌సెంటర్, 15బెడ్లతో డయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించారన్నారు. ప్రజలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదరికం లేని సమాజం కోసం పి4కార్యక్రమంలో 9వేల కుటుంబాలను ఎంపిక చేసి వారిలో వెయ్యి కుటుంబాలకు 6కోట్ల మేర లబ్ధి కలిగించారన్నారు. పి4కార్యక్రమం ప్రపంచానికి రోల్‌మోడల్ అన్నారు. కుప్పాన్ని నెట్‌జీరో దిశగా తీసుకెళ్లాలనేది సిఎం ఆలోచన అన్నారు. సమావేశంలో పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, కాణిపాకం వెంకటేష్, మాజీ సర పంచులు గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, నేతలు సత్యేంద్రశేఖర్, ధనశేఖర్, కనకరాజు, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడిగా బాలసుబ్రమణ్యం శాస్త్రి

కుప్పం, జూలై 6 ప్రభాతవార్త.

కుప్పం కు చెందిన ప్రముఖ వేదపండితులు డాక్టర్ సుబ్రవేటి బాలసుబ్రమణ్యం శాస్త్రి ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డారు.ఆగ్రాలో జరిగిన ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం ఆదివారం ధావత్ ప్యాలెస్ లో జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియామకం పట్ల తన బాధ్యత పెరిగిందని అఖిల భారత బ్రాహ్మణ సమాజానికి సంపూర్ణ సేవలను అందిస్తానని శాస్త్రి వారు తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రదీప్ జ్యోతి, ఉమాధర్ పాటిల్, యష్‌పాల్ తివారీ, చెరకుచెర్ల రఘురామయ్య ,కర్ణాటక మహిళా అధ్యక్షురాలు డా. మాలిని పాల్గొన్నారు.

# పిపిపి విధానంతో ప్రజలకు న్యాయపరమైన సమస్యలు



చంద్రగిరి, జూలై 6 (ప్రభాతవార్త):

### జిఓ నంబర్ 396తో దస్తావేజులేఖరులు రోడ్డుపాలు
### జీఓ రద్దు తోడ్పాటుకై సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం

పబ్లిక్ అండ్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) విధానంతో ప్రజలకు న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం వుందని దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు సంబంధించి జారీ చేసిన జీఓ నంబర్ 396 కారణంగా తాము రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం సబ్ రిజిస్ట్రార్ కొండారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత కొన్ని దశాబ్దాలుగా న్యాయపరంగా, చట్టపరంగా సేవలందిస్తూ ఈ వృత్తి ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు పిపిపి విధానంతో వీధినపడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తున్న రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ సజావుగా సాగుతున్న తరుణంలో ప్రభుత్వం ప్రవేటీకరణ వైపు అడుగులు వేయడం పట్ల భయాందోళన వ్యక్తం చేశారు. చట్టపరమైన, న్యాయపరమైన రిజిస్ట్రేషన్ దస్తావేజులు వున్నంత కాలం స్థిరాస్తి పదిలంగా వుండగలదన్నారు. పిపిపి విధానంతో తమతో పాటు ప్రజలకు సైతం ఇబ్బందులు, సమస్యలు ఎదురయ్యే ప్రమాదం వున్నందున ప్రభుత్వం జీఓ నంబర్ 396 రద్దు చేయడంలో సహకరించాలని కోరుతూ సబ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు సి.ఎం.కేశవులు, డాక్యుమెంట్ రైటర్స్ ఎల్.గోపి, పి.శ్రీనివాస కుమార్, సుబ్రమణ్యం నాయుడు (పెద్దబ్బ) శ్రీకాంత్, చంద్ర, శిరీష్, మల్లికార్జున్, స్టాంప్‌వెండర్లు ఏ.ఉషారాణి, టి.సి.నాగేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



కేవీబీ పురం, జూలై 6 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండలం రాయపేడు ఎస్సీ కాలనీకి చెందిన కె.నాధమునికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.45 వేలు చెక్కును సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి సూచనల మేరకు టీడీపీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి సురేష్ చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య మీ ఉజ్వల భవిష్యత్తుకు పునాది

**డిఈఓ కె.వి.ఎస్.కుమార్**



చంద్రగిరి, జూలై 6 ప్రభాతవార్త:

మీ ఉజ్వల భవిష్యత్తుకు విద్య పునాధి వంటిదని డిఈఓ కె.వి.ఎస్.కుమార్ అన్నారు. మండల పరిధిలోని కొత్త శానంబట్లలో ఆదర్శ ప్రాధమిక పాఠశాలలో నిర్వహించిన ప్రార్ధన కార్యక్రమానికి సోమవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్ధులతో కొంత సమయం ఆప్యాయంగా మాట్లాడుతూ గడిపారు. విద్య యొక్క ఆవశ్యకతను విద్యార్ధులకు వివరిస్తూ క్రమశిక్షణ, నైతిక విలువలు, పరిశుభ్రత వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ కలిగివుండాలన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించిన ఆయన ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్ధుల అభ్యాసన పురోగతిని పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరును పరిశీలించిన ఆయన పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

## శ్రీ ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

పుత్తూరు రూరల్, జూలై 6 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు(తిరుణాళ్లు) ఏర్పాట్లకు సంబంధించి జూలై 14న మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఆలయ ప్రాంగణంలో అమావాస్య కూటమి(గ్రామసభ) నిర్వహించనున్నట్లు ఆలయ కోవిల్‌కార్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆగస్టు 14 నుంచి 24వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఏడాది ఆనవాయితీ ప్రకారం బ్రహ్మోత్సవాలకు ముందు గ్రామసభను నిర్వహించి ఉత్సవాల ఏర్పాట్లు,నిర్వహణ, భద్రత, సేవా కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. కుల, మత బేధాలకు అతీతంగా పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల భక్తులు ఐక్యంగా పాల్గొనే ఈ బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు గ్రామసభలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా గ్రామపెద్దలు, ఉత్సవదారులు, భక్తులు, ఆలయ కార్య నిర్వాహకులు, పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో గ్రామసభకు హాజరై తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర ముదిరాజ్ మహాసభల డైరీ ఆవిష్కరణ

కేవీబీ పురం, జూలై 6 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ డైరీ ఆవిష్కరణకు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు తరణి జయరాంరెడ్డి ఆదేశాల మేరకు కేవీబీ పురం మండలంలోని రాయపేడు గ్రామ పంచాయతీలో ముదిరాజ్ మహాసభ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క ముదిరాజ్ కులస్తులు ఈ యొక్క మహాసభలకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఏదైనా సమస్యలు తమ వద్దకు తీసుకొస్తే పరిష్కరిస్తూ అలాగే ముదిరాజ్ సంఘంను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు కరపారెడ్డి కందస్వామి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి అవసరం సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, కేవీబీ పురం బూత్ ఇన్‌చార్జి నరేష్, వగత్తూరు బూత్ ఇన్‌చార్జి వెంకటేష్, పూడి బూత్ ఇన్‌చార్జి మనోహర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాఘవరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాగలాపురంలో వైసీపీ ఆధ్వర్యంలో బీఎల్‌ఏల సమావేశం



నాగలాపురం, జూలై 6 ప్రభాతవార్త:

నాగలాపురం వ్యాపార సంఘం కల్యాణ మండపంలో మాజీ సర్పంచ్ చిన్నదొరై ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు బీఎల్‌ఏల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి సత్య వేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో మండలంలోని బీఎల్‌ఏలు పార్టీనాయకులు హాజరై ఎన్నికల అంశాలు, పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగింది. నూకతోటి రాజేష్ మాట్లాడుతూ అందరూ కలసి కట్టుగా పని చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని పదవులను కైవసం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో విశ్వారెడ్డి, జగదీష్ రెడ్డి, మోహన్ మొదలియార్, సురేష్‌శెట్టి, దేశప్పన్,ఎంపీపీ శ్యామన్,వైస్ ఎంపీపీ డేనియల్,సుకుమార్, మండల స్థాయి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమీషనర్ (ఎఫ్.ఏ.సి)ను మర్యాదపూర్వకంగా కలిసిన జేబీ శ్రీనివాస్



తిరుపతి కార్పొరేషన్, జూలై 7 ప్రభాతవార్త:

తిరుపతి నగర కమీషనర్(ఎఫ్.ఏ.సి) శారదా దేవిని టీడీపీ ఇంచార్జ్ జేబీ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసారు. మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.సి .మునికృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ ముంద్రి కృష్ణ యాదవ్, దంపూరు భాస్కర్,తాతయ్యగుంట గంగమ్మగుడి చైర్మన్‌మహేష్ యాదవ్,కో క్లస్టర్ కంకణాల రజిని,యూనిట్ ఇంచార్జ్ మాచర్లరఘురాం కలిసి ప్రజల సమస్యలపై చర్చించడంజరిగింది. ..ముఖ్యంగా సర్ గురిం చి చర్చించారు...

## భక్తిశ్రద్ధలతో ప్రదోషకాల పూజలు



రామచంద్రాపురం, జూలై 6 ప్రభాతవార్త:

సాయం స ంధ్య వేళ దోష నివారణకు ప్రదోష కాల పూజలు టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి స్వగృహంలో సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతుల చిత్రపటాలకు, శివలింగానికి పసుపు కుంకుమ విభూది వంటి సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో స్వామి వార్లను అలంకరించారు. ప్రదీప్ అయ్యంగార్ వేదమంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న మహిళలకు తిరుమల రెడ్డి దంపతులు పసుపు కుంకుమ అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోషనివారణకు 16 సోమవారాలు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. మండల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్ధించినట్లు తెలిపారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్ధప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ గావించారు.

## పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకే సర్ కార్యక్రమం...

**ఓటరు నమోదు అధికారి శారదా దేవి...**



తిరుపతి కార్పొరేషన్, జూలై 7 ప్రభాతవార్త:

167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు ఓటర్ల జాబితా యొక్క ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటరు నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. సోమవారం ఎస్.టి.వి నగర్, ఎస్.జి.ఎస్. కళాశాల ఏరియా, ఆటో నగర్, ముత్యాల రెడ్డి పల్లి, 12,13 వార్డు సచివాలయం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, వారికి ఎన్యూమరేషన్ ఫారాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. 2002 తరువాత ఈ ప్రత్యేక ఓటర్ల సవరణ నిర్వహిస్తున్నామని తెలిపారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల సవరణ (SIR) కు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. మీకు ఇచ్చిన ఫారాలను పూర్తిగా నింపి వీలైనంత త్వరగా సంబంధిత సిబ్బందికి అందజేసి సహకరించాలని ఓటర్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి. ఈ. లు మహేష్, లలిత, స్వర్ణ వార్డు కార్యదర్సులు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుండి కళ్యాణ వెంకన్న సాక్షాత్కార వైభవోత్సవాలు

చంద్రగిరి, జూలై 6 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 17 నుండి 19 వరకు సాక్షాత్కార వైభవోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 17 నుండి 19 వరకు ఆలయంలో విశేష పూజలు నిర్వహించనున్నారు. ఈ నెల 17న పెద్ద శేష వాహనం, 18న హనుమంత వాహనం, 19న గరుడ వాహనంపై స్వామి వారు రాత్రి 7 నుండి 8 గంటల వరకు ఆలయ మాడవీధులలో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. స్వామివారి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 16న ఆలయంలో ఉదయం 6.30 గంటల నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయశుద్ధి) నిర్వహిస్తారు. ఈ నెల 20న శ్రీవారిమెట్టు మార్గంలోని పార్వేట మండపంలో ఉదయం 7 గంటలకు పార్వేట ఉత్సవం, ప్రత్యేక ఆస్థానం కన్నుల పండువగా నిర్వహించనున్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 16న తిరుప్పావడై సేవతో పాటు 20వ తేది వరకు ఆర్జిత సేవలను రద్దు చేశారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎంఎల్‌ఏ పులివర్తి నాని**



చంద్రగిరి, జూలై 6 ప్రభాతవార్త:

రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంఎల్‌ఏ పులివర్తి నాని అన్నారు. మండల పరిధిలోని చిన్నరామాపురం, కందులవారి పల్లి పంచాయతీలలో ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాన్ని ఎంఎల్‌ఏతో పాటు డి.ఎఫ్.ఓ. వి.సాయిబాబా కలసి రూ.8,48,650/-లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనుగులను నియంత్రించడానికి అటవీ ప్రాంతాల్లోని వాగులు, వంకలు, కుంటల వద్ద ఆహారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శేషాపురం నుండి మూలపల్లి వరకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి రూ.52 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు.

## వైకాపా మండల యూత్‌కార్యదర్శిగా సాయిసుదర్శన్ రెడ్డి

పెద్దపంజాణి, జూలై 6 ప్రభాతవార్త:



వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మండలయూత్ విభాగం ప్రధాన కార్యదర్శిగా రాయలపేటకు చెందిన సాయి సుదర్శన్ రెడ్డి నియమితులయ్యారు.అలాగే బీసీసెల్ కార్యదర్శగా త్యాగరాజు,మండల యూత్‌విభాగం సంయుక్త కార్య దర్శిగా ఎం.భానుచందర్‌ను నియమిం చారు. వారు మాట్లాడుతూ..తమకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ,మండల పార్టీకన్వీనర్ బాగారెడ్డి,వైస్‌ఎంపీపీ జి.డి బాబు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుహేబ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధికి తమవంతు సాయ శక్తులా కృషిచేస్తామని వారు పేర్కొన్నారు.

## జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



పుత్తూరు రూరల్, జూలై 6 ప్రభాతవార్త:

జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశభక్తుడు, త్యాగశీలి, దేశం కోసం ప్రాణాలు అర్పించి భారతదేశ సమైక్యతకు ప్రేరణగా నిలిచి భారతీయులకు స్ఫూర్తిని నింపిన శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి 125వ జయంతి సందర్భంగా పుత్తూరులో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి కోటకొండ బాబు మాట్లాడుతూ ముఖర్జీ దేశంలో పర్మిట్ విధానాన్ని నిరసిస్తూ జమ్మూకాశ్మీర్ లోకి ప్రవేశించి అరెస్టుకు గురై, అనుమానాస్పద పరిస్థితుల్లో దేశం కోసం ప్రాణాలు అర్పించారని నాటి జనసంఘ్ తరువాత భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించిందని తెలిపారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని వ్యతిరేకించి దేశ సమైక్యత కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన మహాదేశ భక్తుడని వారి ప్రాణ త్యాగ ఫలితమే నేటి 370 అధికరణ రద్దు అని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) నాయకుడు మేకల సుబ్రహ్మణ్యం, నాయకులు హరి, బాబునాయుడు, మనోహర్, గోవింద్, వెంకటయ్య పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలితోనే ఉజ్వల భవిష్యత్తు

### ప్రిన్సిపాల్ డా. పి. సిరి కుమార్
### అనంత లా కళాశాలలో ఉచిత వైద్య శిబిరం



తిరుపతి విద్య, జూలై 6 ప్రభాత వార్త

స్థానిక అనంత లా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సిరి కుమార్ అభ్యర్థన మేరకు, ఆయన పర్యవేక్షణలో సోమవారం కళాశాల ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్స్ సంస్థ అయిన అమరా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వైద్య బృందం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ వినూత్న శిబిరంలో వందలాది మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొని నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా పొందారు.ఈ శిబిరానికి అమరా హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు డా. మేఘనా,డా.కిరణ్, హాస్పిటల్ మేనేజర్ విజయ్ , వారి ప్రత్యేక పారామెడికల్ సిబ్బంది తరలివచ్చి సేవలందించారు. ఉదయం నుంచి ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులకు విడివిడిగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయిల (షుగర్) పరీక్షలతో పాటుగా జనరల్ హెల్త్ చెకప్స్ నిర్వహించారు. అనంతరం వైద్యులు డా. మేఘనా, డా. కిరణ్ మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, అందువల్ల చదువుతో పాటు నిత్యం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా కాలానుగుణంగా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు తమకు ఉన్న పలు ఆరోగ్య సమస్యలు, సందేహాలను వైద్యుల దృష్టికి తీసుకురాగా వారు ఓపికగా సమాధానాలిస్తూ ఉచితంగా వైద్య సూచనలు, ప్రిస్క్రిప్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సిరి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం వారి విద్యాభ్యాసంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు చదువులో రాణించగలరని అభిప్రాయపడ్డారు.విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు తమ కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో భాగంగా మరిన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలతో పాటు, గ్రామీణ ప్రజలకు అవసరమైన న్యాయ అవగాహన సదస్సులను కూడా విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఇంతటి అద్భుతమైన శిబిరాన్ని తమ కళాశాలలో నిర్వహించి ఉచిత సేవలు అందించిన అమరా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ యాజమాన్యానికి, డా. మేఘనా, డా. కిరణ్, మేనేజర్ విజయ్ బృందానికి ప్రిన్సిపాల్ కళాశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన లా కళాశాల అధ్యాపక బృందాన్ని, బోధనేతర సిబ్బందిని మరియు సమన్వయకర్తలుగా వ్యవహరించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను సద్వినియోగం చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యుత్‌షాక్‌కు గురై ఆవు మృతి



పెద్దపంజాణి జూలై 6 ప్రభాతవార్త:

మండలంలోని అమ్మరాజుపల్లి గ్రామంలో ఓ పాడిఆవు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందింది. గ్రామానికి చెందిన రైతు హరినాథ్ రెడ్డి భార్య తమవ్యవసాయ పొలాలవద్ద ఆవును మేతకోసంకట్టేసి వచ్చింది.ఈ సమయంలో సమీపంలోఉన్న విద్యుత్ వైర్లుతెగి ఆవుమీద ఒక్కసారిగా పడడంతో విద్యుత్‌షాక్‌కుగురై ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. పాడిఆవు విలువ దాదాపు లక్షరూపాయలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు హరినాథ్ రెడ్డి కోరారు.

**PASSPORT MISSING**

● I,MANNURU SUBRAMANYAM REDDY, S/O GUNDAL REDDY, KUMMARAPALLI (VI) CHITVEL (MD) TIRUPATI (DIST)516104, PASSPORT NO:C7722410 I HAVE MISSED MY PASSPORT AT CHITVEL XEROX SHOP WHEN 22-06-2026.IF FIND PLEASE INFORM CELL NO: 9177174390

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత



మహిళా ఎస్సై దీపికా

తిరుపతి విద్య, జూలై 6 ప్రభాతవార్త

ప్రకృతిని కాపాడుకుంటేనే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన, కాలుష్య రహిత భవిష్యత్తును అందించగలమని మహిళా పోలీస్ ఎస్.ఐ. దీపికా ఉద్ఘాటించారు. స్థానిక యం.ఆర్. పల్లి బ్రాంచ్‌లోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల ఆధ్వర్యంలో మిషన్ హరితోదయ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై భారీ అవగాహన ర్యాలీని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా ఎస్.ఐ. దీపికా, ఎ.యస్. వి. రోహిణి, ఏ.జి.యమ్ సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. దీపికా మాట్లాడుతూ, మారుతున్న కాలంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ప్రతి విద్యార్థి తన జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటడమే కాకుండా, అది వృక్షంగా మారేంత వరకు బాధ్యతగా సంరక్షి ంచడాన్ని ఒక కర్తవ్యంగా భావించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏ.జి.యమ్. సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా సమాజం పట్ల గౌరవం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కూడా అలవడాలని ఆకాంక్షి ంచారు. నేటి తరం విద్యార్థులు చేసే చిన్న మంచి పని అయినా, అది రేపటి సమాజంలో విప్లవాత్మకమైన పెద్ద మార్పుకు కారణమవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెట్లను నాటుదాం భవిష్యత్తును కాపాడుదాం, ప్లాస్టిక్‌ను నివారిద్దాం పర్యావరణాన్ని పెంపొందిద్దాం అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ యం.ఆర్. పల్లి పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి, స్థానిక ప్రజల్లో పర్యావరణంపై విస్తృత అవగాహన కల్పించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై నిర్వహించిన డ్రాయింగ్, వ్యాస రచన పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, షీల్డులను అందజేసి అభినందించారు. ఈ విశేష కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ రఘునాథ్, ప్రిన్సిపల్ లక్ష్మి ్మ, డీన్ గౌసియా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు , పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్ అండ్ బి పనుల పై సమీక్ష

రైల్వేకోడూరు రూరల్, జులై 6 ప్రభాతవార్త



రైల్వే కోడూరు లోని ఆర్ అండ్ బి సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న పనులపై సోమవారం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషావల్లి సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కోడూరు, వెంకటగిరి రోడ్డు పనులకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్కు పంపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెడ్డివారిపల్లె వద్ద ఉన్న బ్రిడ్జి పనులు దాదాపు పూర్తయ్యాయని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. వేగవంతంగా రైల్వే కోడూరు మండల పరిధిలో ఆర్ అండ్ బి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఆర్ అండ్ బి డిఈ జయప్రకాష్, జెఈ దాదాభాష పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

రైల్వే కోడూరు అర్బన్, జులై 6, ప్రభాత వార్త.



రైల్వే కోడూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ తొలి ఉపప్రధాని బాబు జగజీవన్ రావు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాళ్ళ హేమన వర్మ, సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి,డిస్ట్రిక్ యూత్ జనరల్ సెక్రటరీ గని (రాజా ) గునిశెట్టి రమేష్, సుబ్రహ్మణ్యంరెడ్డి, కరిముల్లా, సిద్దయ్య, తాడి రాజా,దాసరి వంశీ, పగడాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలి

తాసిల్దార్ సిద్దేశ్వర రావు..

ఓబులవారిపల్లి 6 జూలై ప్రభాతవార్త



ప్రజా విన్నతుల ద్వారా వచ్చిన సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపాలని ఓబులవారిపల్లి తాసిల్దార్ సిద్దేశ్వర రావు అన్నారు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆయన దాదాపు 50 వేలతులపై ప్రజా సమస్యలు ఆయనకు సమర్పించినట్లు తెలుస్తోంది మోటివేషన్ భూమి కొలతలు ఇంటి స్థలాలు ఆధార్ కార్డులు ఆన్లైన్ కొరకు వింత పత్రాలు వచ్చాయని వాటిని శాఖా పరమైన అధికారులకు పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మల్లికార్జునరెడ్డి మండల సర్వేయర్ నాగలక్షి ్మ వీఆర్వోలు పాల్గొన్నారు

## ఉపాధి పనులు కల్పించాలని పీజీఆర్ఎస్‌లో వినతి

ఉపాధి అధికారుల నిర్లక్ష్యంపై పిర్యాదు



పెనగలూరు, జూలై 6 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజ కవర్గం పెనగలూరు మండలం తమకు ఉపాధి పనులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తిరుణంపల్లి దళితవాడ ఉపాధి కూలీలు తహశీల్దార్ ప్రేమ్ కుమార్ కు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం ఇచ్చారు. పనులు చేయాలని ఉపాధి అధికారులు మష్టర్ లు కూడా ఇచ్చి ఉన్నారని చెప్పారు. కేవలం రాజకీయాలతోనే ఉపాధి కూలీలకు పనులు లేకుండా ప్రజల పొట్ట కొడుతున్నారని తెలిపారు. పేదలకు పనులు కల్పించడానికి కూడా అధికారులు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిస్తూ ఆవేదన చెందారు. వెంటనే ఉపాధి అధికారులతో మాట్లాడి ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ని ఉపాధి కూలీలు కోరారు. ఉపాధి పనులు కావాలని తొలిసారిగా కూలీలు వచ్చి ప్రజా సమస్యల పరిష్కార వేధిక లో పిర్యాదు చేయడం అధికారుల పని తిరుకు నిదర్శనం కావడం విశేషం. ఈ సంధర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎంపీడివో, ఉపాధి అధికారులతో మాట్లాడి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఘనంగా బత్యాల 71 వ జన్మదిన వేడుకలు

రైల్వే కోడూరు అర్బన్, జులై 6, ప్రభాత వార్త.



రైల్వే కోడూరు పట్టణంలోని బత్యాల భవన్లో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. పోతురాజు నవీన్ ఆధ్వర్యంలో బిసిఆర్ అభిమానులు స్వచ్ఛందంగా దాదాపు వందల సంఖ్యలో రక్తదానం చేసి బిసిఆర్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. బిసిఆర్ అభిమానులు, టిడిపి కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి బత్యాల చెంగల్రాయుడు 71వ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మధ్యహనానికి కార్యక్రమాలు పూర్తిచేసుకుని రాజంపేట బత్యాల భవన్లో అభిమానుల అభీష్టం మేరకు అక్కడ కేక్ కట్ చేసి అభిమానులతో కలిసి అక్కడే భోజనం ముగించుకుని అనంతరాజుపేట ఎస్టి గురుకుల చేరుకొని పాఠశాలలో ఎస్టి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు మొదలగు వస్తువులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున బత్యాల అభిమానులు,ఎన్డీఏ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయల్ యువర్ సిఎండి కి 52 వినతులు



తిరుపతి,జులై 6ప్రభాతవార్త:

ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి 52 వినతులు అందినట్లు ఆ సంస్థ సిఎండి శివ శంకర్ లోతేటి తెలిపారు. 52 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 1800 425 155333కు కాల్ చేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చున్నారు.

## మహా లక్ష్మీ దీప పూజకు సమర్ధవంతంగా ఏర్పాట్లు

ఎంఎల్ఏ పులివర్తి నాని



చంద్రగిరి, జూలై 6 ప్రభాతవార్త:

టిటిడి అనుబంధ శ్రీకోదండరామస్వామి ఆలయం ఆవరణలో ఈ నెల 10న నిర్వహించతలపెట్టిన మహాలక్ష్మి దీపపూజకు సమర్ధవంతంగా ఏర్పాట్లు చేయాలని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. స్థానిక రాములవారి ఆలయంలో మహాలక్ష్మి దీప పూజ ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం 2 వేల మంది మహిళలు ధీప పూజకు హాజరయ్యే అవకాశం వున్నందున ఎక్కడా ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. భక్తులకు అవసరమైన త్రాగునీరు, చలువ పందిళ్ళు, క్యూలైన్లు, మైక్‌సెట్లు, భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలన్నారు.

## బిడ్డల ఆరోగ్య స్థాయిని తల్లులే చూసుకోవాలి



పుత్తూరు రూరల్, జూలై 6 ప్రభాతవార్త:

తల్లులకు బిడ్డల యొక్క ఆరోగ్య స్థాయిని తల్లులే చూసుకోవాలని సూపర్‌వైజర్ శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం పుత్తూరు రజక కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్టు ఆధ్వర్యంలో బాలామృతం ప్లస్ మీద అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్‌వైజర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ తల్లులకు బిడ్డల యొక్క ఆరోగ్య స్థాయిని తల్లులే చూసుకోవాలని వారికి పోషణ స్థితి మెరుగుపరిచేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. టాటా ట్రస్టు ప్రోగ్రామ్ అసోసియేట్ సంతోషి బాలామృతం ప్లస్ ఆకలి పరీక్ష అనేది జరిపించారు. బాలామృతం ప్లస్ ఒక్క ముఖ్య ఉద్దేశం తెలిపారు. ఇందులో ఉన్న పోషకాలు విటమిన్లు మినరల్స్ ఇవన్నీ పిల్లలకి ఎంతో ముఖ్యం, వాళ్ల పోషణ స్థితి కోసమని తెలిపారు. అనంతరం ఎలిజిబుల్ ఎస్ఏం, ఎంఏఎం పిల్లలకు బాలామృతం ప్లస్ అందించారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగాహనతోనే సైబర్ మోసాల నివారణ సాధ్యం

చిట్వేలి, జూలై 6, ప్రభాతవార్త:




ఆన్లైన్ వేదికగా పెరుగుతున్న సైబర్ మోసాల గూర్చి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రైల్వే కోడూరు రూరల్ సిఐ శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో ఎస్సై వినోద్ కుమార్ మరియు సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు సైబర్ మోసాలు జరుగుతున్న తీరును, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ప్రలోభాలకు గురి చేసే ఫోన్ కాల్స్ కు దూరంగా ఉండాలన్నారు.కోడిపందాలు,జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పిల్లల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. మోటారు వాహన చోదకులకు లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరి అన్నారు. మీరు చూసిన చట్ట వ్యతిరేక సమాచారం తమకు తెలపాలని, వారి వివరాలు గోప్యతగా ఉంటాయని, మంచి సమాజాన్ని నిర్మించడంలో మనమంతా భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీరభద్రుని ఆలయంలో విశేష పూజలు.

చిట్వేలి, జులై 6, ప్రభాతవార్త:



స్థానిక మండల పరిధిలోని పాత చిట్వేలి గ్రామం నందు ప్రసిద్ధి చెందిన అతి పురాతన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం నందు జూలై 8 మరియు 9 తేదీలలో విశేష పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ పెద్దలు తెలిపారు. కేరళకు చెందిన ప్రసిద్ధ నారాయణ సంబోధరి పండితులచే గణపతి, మృత్యుంజయ, భగవతి, శత్రుసంహార, సుదర్శన హోమాలను;అష్ట మంగళ విశేష పూజలు నిర్వహణ ఉంటుందన్నారు. కుటుంబ, ఆర్థిక, వివాహ సమస్యలకు గవ్వల సంఖ్యాశాస్త్రంచే పరిష్కారం సూచిస్తారన్నారు. రెండు రోజులపాటు అన్నప్రసాద వితరణ జరుగుతుందని, ఈ విశేష పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దైవ కృపను పొందాలని ఆలయ పెద్దలు పిలుపునిచ్చారు.

# తిరుపతి డివిజన్

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు ఫుల్ కావడం హర్షణీయం

డీఈఓ కె.వి.ఎన్. కుమార్

తిరుపతి విద్య, జూలై 6 ప్రభాత వార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగి అడ్మిషన్లు పూర్తి కావడం, నో అడ్మిషన్ బోర్డులు పెట్టే స్థాయికి చేరడం అత్యంత అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కె.వి.ఎన్. కుమార్ కొనియాడారు. తిరుపతి అర్బన్ మండల పరిధిలోని మంగళం (ట్రెండ్స్) మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను స్వయంగా పరిశీలించి పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చకచకా సమాధానాలు చెప్పడంతో ఉపాధ్యాయుల బోధనా తీరును అభినందించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 285 మంది విద్యార్థులుండగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 314కు పెరగడం ఉపాధ్యాయుల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచేలా మరింత నాణ్యమైన విద్యను అందించాలని, బోధనలో నూతన పద్ధతులు అవలంబిస్తూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమ విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని డీఈఓ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత రేబీస్ టీకాల శిబిరానికి విశేష స్పందన

410 పెంపుడు జంతువులకు వ్యాక్సిన్లు



తిరుపతి విద్య జూలై 6 ప్రభాత వార్త

ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని తాతయ్య గుంట పట్టణ పశువైద్యశాల, పశువైద్య కళాశాల క్లినికల్ కాంప్లెక్స్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని నిర్వహించారు.ఈ మెగా క్యాంప్‌లో తిరుపతి నగర పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన పెంపుడు కుక్కలు, పిల్లులు కలిపి మొత్తం 410 జంతువులకు ఉచితంగా రేబీస్ వ్యాక్సిన్లు వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) ప్రొఫెసర్ డాక్టర్ టి.వి. రమణ జ్యోతి ప్రజ్వలన చేసి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశువులు , పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే ప్రమాదకరమైన జూనోటిక్ వ్యాధులను పూర్తిగా అరికట్టాలంటే హ్యూమన్ డాక్టర్లు, వెటర్నరీ డాక్టర్లు ఇరు వర్గాలు కలిసి వన్ హెల్త్ కాన్సెప్ట్‌తో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ పరిశోధక సంచాలకులు డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. మూగజీవాల నుంచి వ్యాపించే జూనోటిక్ వ్యాధుల పట్ల పశువైద్యులు సమాజంలో నిరంతరం విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య మాట్లాడుతూ, పెంపుడు జంతువుల యజమానులు నిరక్ష ్యం చేయకుండా సకాలంలో టీకాలు వేయించడం ద్వారా ఇలాంటి ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే అరికట్టవచ్చని స్పష్టం చేశారు.వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ అధిపతి డాక్టర్ ఎస్. భావన మాట్లాడుతూ, నగరంలోని పెంపుడు జంతువుల యజమానుల సౌకర్యార్థం ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశామని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం హర్షణీయమన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో క్లినికల్ కాంప్లెక్స్ వైద్య నిపుణులు డాక్టర్ నరసింహ, డాక్టర్ స్వామిబాబు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రభావతి, డాక్టర్ విజ్ఞతలతో పాటు పశువైద్య విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని సేవలందించారు.

## అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదు

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్




తిరుపతి విద్య జూలై 6 ప్రభాత వార్త

ప్రశ్నించే జర్నలిస్టులు, సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ ఎస్వీ యూనివర్సిటీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి సి. ప్రవీణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ, అర్ధరాత్రి అరెస్టులతో రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ జర్నలిస్ట్ ప్రశ్న రామన్ పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, విమర్శలను అణచివేయడం మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చిన్న, నగర కార్యదర్శి వినయ్, విక్రమ్, పూర్ణ, ఓం రాజ్, గణేష్ తదితర విద్యార్థి, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ సంస్కృత వర్సిటీలో ఇంటర్ తరగతులు ప్రారంభం




తిరుపతి విద్య జూలై 6 ప్రభాత వార్త

స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నూతనంగా ఇంటర్మీడియట్ సమాన కోర్సు లో ప్రవేశం పొందిన విద్యార్థులకు సోమవారం నూతన విద్యా సంవత్సరం తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. వర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ఉద్ఘాటన సమారోహానికి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జి.యస్.ఆర్. కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధతో సంస్కృత భాషను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రతి ఒక్కరూ సంస్కృత విజ్ఞానాన్ని ఆధునిక టెక్నాలజీతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అకడమిక్ డీన్ విద్యార్థులకు వర్సిటీ నియమ నిబంధనలను వివరించారు. (ఇంటర్) కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కనపాల కుమార్ కోర్సుకు సంబంధించిన పూర్తి వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ సహాయక సిబ్బంది డాక్టర్ మల్లిక, నూతన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

